జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
మంగళవారం 14, జనవరి 2025 పేజీలు 7



## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 13, ప్రజా జ్యోతి:** జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరు సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో, ఆనందోత్సావాలతో జరుపుకోవాలని కలెక్టర్ తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రజలందరికి భోగభాగ్యాలు అందించాలని నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సావాలతో వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## అన్నారం షరీఫ్ అనగానే ముందుగా గుర్తుకొచ్చేది కందూరు

- అన్నారం దర్గా ఒక మానసిక చికిత్సాలయంగా పేరు పొందింది..
- తూములో ఎన్ని ముంతలు వేసినా బయటకు రావు
- కందూరు రెండు రకాలు యాట కందూరు, కోడి కందూరు
- ఈనెల 16, 17, 18 తేదీలలో జరిగే ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలి
- వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్, షేక్ ముంతాజ్ హుస్సేన్

4 లో..



పర్వతగిరి, జనవరి 13 (ప్రజాజ్యోతి)
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని భక్తుల కొంగుబంగారంగా ఈ దర్గా మారడంతో అన్నారం కాస్తా అన్నారం షరీఫ్‌గా మారిపోయింది. దర్గా ఒక మానసిక చికిత్సాలయంగా పేరు పొందింది. ఇక్కడకు వచ్చే భక్తుల్లో చాలామట్టుకు మానసిక రుగ్మతల నుంచి బయటపడటానికే వస్తుంటారట. ఎక్కడెక్కడో పెద్ద పెద్ద వైద్యులు సైతం నయం చేయలేని రుగ్మతలు ఇక్కడకు వచ్చి దర్గాలో నిద్రలు చేస్తూ భక్తి భావంతో కోరుకుంటే నయమవుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.

### శరభ శరభ వీరభద్ర నామస్మరణతో మార్మోగిన
# కొత్తకొండ దేవాలయం

**భీమదేవరపల్లి జనవరి 13 ప్రజా జ్యోతీ**
తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానం నందు భోగి పండుగ రోజున శరభ శరభ వీరభద్ర నామస్మరణతో కొత్త కొండ వీరభద్ర దేవాలయ ప్రాంగణం మార్మోగింది. నిబంధనలు పాటిస్తూ భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం భోగి పండుగను పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకములు అమ్మవారికి శ్రీ చక్ర అర్చన నవావరణ పూజ అర్చకులు నిర్వహించారు.

6 లో..

**కిక్కిరిసిన భక్తులు**

**వీరభద్రునికి సమర్పించిన వీర బోనం**





# ఘనంగా శ్రీ గోదా రంగనాయకస్వామి కళ్యాణం





**నర్సింహులపేట జనవరి 13 (ప్రజా జ్యోతి)**
భోగి పండుగ సందర్భంగా సోమవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయంలో " శ్రీ గోదా రంగనాయక స్వామి " కళ్యాణంను సేవా సమితి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కుమార చార్యులు శివకృష్ణ చార్యులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవం లో విశ్వక్ సేన ఆరాధన పుణ్యాహావచనం మాంగల్య ధారణ ను వేదమంత్రంల మధ్య కళ్యాణం ను నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణం లో మంచినీళ్ల రవీందర్ రెడ్డి రజిత దంపతులు మరియు తాడబోయిన వెంకన్న లు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి సేవా సమితి సభ్యులు కిషోర్ కుమార్ యాకూబ్ రెడ్డి శేషుకుమార్ ప్రేమ్ కుమార్ ప్రభాకర్ భక్తులు మరియు గ్రామస్తులు కొండబత్తిని జగదీశ్వర్ మంచినీళ్ల మల్లారెడ్డి ఇమ్మడి మహేష్ బొల్లం మోహన్ రావు వణకురి వెంకటనర్సయ్య కొత్త శ్రీనివాస్ రెడ్డి తాడబోయిన వెంకన్న కొత్త శ్రీనివాస్ రెడ్డి చౌడవరపు శ్రీనివాసు విక్రమ్ ప్రవీణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి బియ్యం నిత్యాసరాలు పంపిణీ చేసిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్

**రాయపర్తి జనవరి 13 ప్రజా జ్యోతి.**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బి.ఆర్.ఎస్ యూత్ నాయకులు గంగారపు ఎల్లయ్య తల్లి గంగారపు ముత్తమ్మ ఇటీవల ప్రమాద వశత్తు విద్యుత్ షాక్ తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి,50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు లిదేశబోయిన ఉపేందర్, పార్టీ ముఖ్య నాయకులు పూస వెంకటేశం,పెండ్లి వెంకన్న, రవి, శాస్త్రబోయిన యాకయ్య, ఎనబోతుల మల్లేశం, పిరని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**దాస్యం వినయ్ భాస్కర్ .**

**కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కును అందజేత.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 13, ప్రజా జ్యోతి.**
కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి ఇటీవల మరణించారు. కాగా పార్టీ సభ్యత్వ బీమా చెక్కు రెండు లక్షలు రాగా దాస్యం వినయ్ భాస్కర్ వడ్డేపల్లి ఇంటి వద్ద సోమవారం రోజున చెక్కును బాధిత కుటుంబసభ్యులు (కుమారస్వామి భార్య సవితకు ) అందజేశారు. పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల అధ్యక్షుడు బండి రజనీ కుమార్, బైరాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మధుకర్ రెడ్డి , పీఏసీఎస్ మల్లారెడ్డి పల్లె సొసైటీ వైస్ చైర్మన్ ములకలపల్లి జయశంకర్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గోగుల శ్రీనివాస్, టీఆర్ఎస్వీ నాయకులు జట్టి రాజేందర్, నాయకులు పిడుగు రాజేందర్, యాదగిరి, శివకుమార్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణోత్సవం

**శాయంపేట జనవరి 13 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో ని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో సోమవారం గోదాదేవి రంగనాయకుల కళ్యాణాన్ని వేదమంత్రాల మధ్య వైభవంగా అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి నిర్వహించారు. కళ్యాణ దాతలు అడ్వకేట్ గట్ల విజయపాల్ రెడ్డి సరోజన దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను తలంబ్రాలను అందజేశారు. దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రాజమణి దంపతులు తమ ఇంటి వద్ద నుంచి తలంబ్రాలను పట్టు వస్త్రాలను మంగళ వాయిద్యాల మధ్య తీసుకొని వచ్చి స్వామివారికి సమర్పించారు. అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్య మొదట విశ్వక్సేన ఆరాధన రక్షాబంధన పూజ కన్యాదాన పూజ నిర్వహించి అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. ఈ కళ్యాణంలో అడ్వకేట్ లెక్కలు జలంధర్ రెడ్డి గట్ల భగవాన్ రెడ్డి జిన్నా కృపాకర్ రెడ్డి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## క్రీడాకారులకు క్రికెట్ స్పోర్ట్స్ టిషర్ట్ అందజేసిన ఆది రఘు



**టేకుమట్ల జనవరి 13 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటున్న రామకృష్ణపూర్(టీ),టేకుమట్ల టీం సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆది రఘు క్రికెట్ స్పోర్ట్స్ టిషర్ట్ అందజేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బొడ్డు సదానందం,గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మల స్వామి,తుమ్మల నాగరాజు, మచ్చ రాజయ్య,రాంకుమార్ స్వామి, రాములు ప్రభాకర్,గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు నిర్వహించిన బిజెపి మండల అధ్యక్షులు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 13**



ఘనపూర్ మండలం నగరంపల్లి గ్రామపంచాయతి లొ సంక్రాతి ఉత్సవాలా సందర్భంగా నిర్వహించన ముగ్గుల పోటీలో ఘనపూరం బీజేపీ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా ముగ్గుల పోటీలోని విజేతలకు బహుమతులు ప్రధానము చేయడం జరిగింది ఈ కార్యక్రమం లొ జిల్లా నాయకులు ఎర్రబెల్లి భాస్కర్ రావు మండల సీనియర్ నాయకులు చింతిరెడ్డి పాపిరెడ్డి, మామిడిపెల్లి రాజయ్య,బూత్ అధ్యక్షులు హరిలాల్, వడ్డెం రాజశేఖర్,ఇనిగాలా మొగిలి మరియు మండల నాయకులు దాకూరి కృష్ణ రెడ్డి, అరుణ, శంకర్,బుర్ర నరేష్, ఇనిగాలా చందు, తోట్ల రాజగోళ్ళ గ్రామస్తులు గొర్రె రవి పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి, ఆరుగురు వ్యక్తులు అరెస్ట్

**శాయంపేట జనవరి 13 ప్రజా జ్యోతి :** పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్, ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంగిరేణి గూడెం గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి 9940 రూపాయలను ఒక కారు ఒక బైకు 7 సెల్ ఫోన్లు మరియు 52 పేక ముక్కలను స్కోర్ కార్డులను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



# భోగి సంక్రాంతి సందర్భంగా ఆడపడుచులకు ముగ్గుల పోటీలు

**టేకుమట్ల జనవరి 13 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు సంప్రదాయాలు ఉట్టిపడేలా రంగవల్లులతో సంక్రాంతి పండుగకు కొత్త శోభ వర్ణ శోభితమైంది ఆడపడుచులు మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ముగ్గులు వేసేందుకు ముందుకు వచ్చి ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేశారు. ఊరంతా భోగి పండుగ వేళముగ్గులతో సందడి నెలకొంది సంక్రాంతికి ఘనంగా స్వాగతం పలుకుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న ఆడపడుచులకు గెలుపొందిన వారికి నవ చైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథిగా విచ్చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేశారు.



# బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**టేకుమట్ల జనవరి 13 ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని కుందనపల్లి లో బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు పోన్నం చంద్రయ్య ఉపాధ్యక్షులు, మాస్కుల రాజయ్య, గుజ్జుల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు: పెరల రాజేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి: బోనల సాగర్,సహాయ కార్యదర్శి నడిగోట్ట రాజయ్య,కోశాధికారి అబ్బ కుమార్,ప్రచార కార్యదర్శి జూజిరి కుమారస్వామి,ముఖ్య సలహాదారులు పర్ణంది పైడి,దోమ్మటి ఓదెలు,జంగిలి లక్ష్మణ్ రావ్,యండి అంకుష్, బోనల నర్సయ్య, వేల్పుల సమ్మయ్య, గ్రామశాఖ నూతన అధ్యక్షుడు పోన్నంచంద్రయ్య మాట్లాడుతూ తన ఎన్నిక కు సహకరించిన మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన మీద నమ్మకంతో నా ఎన్నికనుఎకగ్రీవం చేసిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పింగిలి వెంకటేశ్వర్ల



రెడ్డి,పిఎసిఎస్ మర్కెట్ డైరక్టర్ మారం లింగారెడ్డి,మాజీ ఎంపిపి బందెల నరేష్, గువ్వడి లక్ష్మణ్, యూత్ నాయకులు మేకల రాజు,సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్,యండి సలీం, బోనల సతీష్, జంగలపల్లి రమేష్, పంజాల రాకేష్, నడిగొట్ట సంపత్,గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల పాల్గొన్నారు.

# యువత క్షణికావేశం తగ్గించి క్రీడల్లో రాణించాలి





**వెంకటాపురం సి.ఐ బండారి.కుమార్**

**వెంకటాపురం,జనవరి 13 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా,వెంకటాపురం మండలం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆలుబాక గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ను వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి. కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీ.ఐ మాట్లాడుతూ..క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం,మనోధైర్యం కలుగుతుందని,దానివల్ల యువత సన్మార్గంలో నడిసే అవకాశం ఉందని,క్రీడల్లో మెరుగైన ప్రదర్శన చేసి భవిష్యత్తులో ఎదగాలని యువతకు పిలుపు నిచ్చారు. నేటియువత క్షనీకావేశంతో ఆత్మ హత్యకు పాల్పడుతున్నారని కష్ట సుఖాలను ఎదురించి క్రీడలను యువత ఆదర్శంగా తీసుకోని జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిందుకు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం కమిటీకి ధన్యవాదములు తెలిపారు. మరిన్ని క్రీడలు మున్ముందు నిర్వహించాలని అన్నారు. క్రీడాభిమానులకు,క్రీడాకారులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పోటీలలో మొదటి బహుమతి కలిపాక,రెండవ బహుమతి సీతారంపురం గెలుచు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి. చిరంజీవి,దామోదర్,సంఘం మండల కార్యదర్శి ఇర్ప. శ్రీనివాస్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం. వాసు,కుమ్మరి. శ్రీను, సిఐటియు జిల్లా అధ్యక్షులు నరసింహ చారి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం. ఆదినారాయణ,తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సోడి. అశోక్, పవన్,నరసింహ స్వామి పాల్గొన్నారు.





# పాలకుర్తిని సందర్శించాలని కాంగ్రెస్ నేత, వాయునాద్ ఎంపీ ప్రియాంక గాంధీని కోరిన ఎమ్మెల్యే యషశ్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి జనవరి13( ప్రజా జ్యోతి)**



కాంగ్రెస్ పార్టీ అధినేత వాయనాడ్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిచిన ప్రియాంక గాంధీని ఢిల్లీలోని వారి నివాసంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రియాంక గాంధీని మర్యాద పూర్వకంగా కలిసి వారికి జన్మ దిన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం యశోశ్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే వాయునడ్ ఎంపీగా అధిక మెజార్టీతో గెలిచిన ప్రియాంక గాంధీని అభి నందించామన్నారు. మొన్న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో నేను ఎమ్మెల్యేగా గెలవడానికి నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించి అధిక మెజార్టీతో గెలిపించారని మరోసారి పాలకుర్తి నియోజకవర్గం సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించిలని కోరారు.

# ఐనవోలు జాతరలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

**ఐనవోలు జనవరి 13 (ప్రజా జ్యోతి ):**



హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోశ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు 2025 సం ,,హాహాజాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం భోగి పండుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పట్నాలు వేసి డోలు వాహిద్యాలతో దేవాలయం చుట్టూ తిరుగుతూ శ్రీ స్వామి వారికి బోనాలు సమర్పించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ , ఇతర శాఖ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేశారు.

# మరిపెడలో ఘనంగా భోగి

**మరిపెడ,జనవరి13(ప్రజాజ్యోతి)**

మరిపెడ మండలంలోని అన్ని గ్రామాలలో భోగిమంటలు వేసుకున్నారు. అనంతరం దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. మండలంలోని గిరిపురం గ్రామంలో మురారి శెట్టి మనస్ నాగ కు భోగి పళ్ళు పోశారు. ప్రధమంగా రేగిపళ్లను, బంతిపూలు,చిల్లర నాణాలను మానసినాగకు తలపై పోశారు. మురారి శెట్టి ఉప్పలయ్య,రమాదేవి,గుండా లక్ష్మమ్మ, మారం అనంతరాములు, లక్ష్మి, మురారి శెట్టి వివేకు,శ్రావణి,గుడిపాటి నాగలక్ష్మి, మారం వెంకట సాయి కిరణ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, లావణ్య పాల్గొన్నారు.



## ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం

**తొర్రూరు, జనవరి 13 ( ప్రజా జ్యోతి )**

తొర్రూరు గ్రామ ఇలవేల్పు వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం వైభవగా పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారంగా ఆలయ అర్చకులు అలహరి శ్యాంసుందర్ నిర్వహించారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వామివారికి పాదప్రక్షాలనం కన్యాదానం జిలకర బెల్లం మాంగల్య ధారణ తలంబ్రాలతో వేదమంత్రోచ్చారణతో స్వామివారి కళ్యాణం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి పుర ప్రముఖులు, తొర్రూరు మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, రాము రాజేష్ , ఓలేటి



శేషాచార్యులు, కృష్ణమాచార్యులు , ఫణీంద్ర తదితరులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

## అన్నారం షరీఫ్ అనగానే ముందుగా గుర్తుకొచ్చేది కందూరు





మొదటి పేజీ తరువాయి

ఇదంతా ఎలా వ్యాప్తిలోకి వచ్చిందో గ్రామ పెద్దల చెపుతున్నారు. మొదటగా ఒకాయన మానసిక సమస్యతో బాధపడుతూ ఇక్కడకు వచ్చాడట. యాకుబ్‌షా వలిని దర్శించుకుని దర్గాకు మొక్కితే తన రుగ్మతలు తగ్గిపోవడంతో ప్రజలకు ఈ దర్గాపై నమ్మకం ఏర్పడినట్లు గ్రామస్థులు అంటున్నారు.

**ఈ దర్గాకు వచ్చే భక్తులు కందూరు నిర్వహిస్తే కొంగు బంగారం ....** అన్నారం షరీఫ్ అనగానే ముందుగా గుర్తుకొచ్చేది కందూరు. భక్తులు తమ కోర్కెలు నెరవేరితే కందూరు చేస్తామని యాకూబ్ సాహెబ్‌కు మొక్కుతారు. కందూరు రెండు రకాలుగా ఉంటుంది. యాట కందూరు, కోడి కందూరు. యాట లేదా కోడిని ముందుగా దర్గా వద్ద బాబాకు మొక్కుకుని పక్కనే వీటిని బలిస్తారు. వేడి చేసిన బొగ్గలను ముంటలో వేసి పొగవచ్చేలా పూదు చల్లుంకుంటూ డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా దర్గాకు వద్దకు చేరుకుంటారు. దర్గాలో ఐదుగురు ముతావలిలు (ముజావర్లు, పూజార్లు) భక్తులు తీసుకొచ్చిన వాటిలో ఒక దానిని దర్గాలో ఉంచి నైవేద్యంగా సమర్పిస్తారు. మరొక దానిని తూములో వదిలివేసి మొక్కులు చెల్లించుకుంటారు.

**తూము యొక్క ప్రత్యేకత..** అయితే ఇక్కడో విశేషముంది. తూములో ఎన్ని ముంతలు వేసినా బయటకు రావు. తూము నిండదని ముజావర్లు చెబుతున్నారు. ఈ తంతు ముగిసిన తర్వాత భక్తులు తిరిగి తమ బస ఉన్నచోటకు వెళ్లి సామూహిక భోజనాలు చేస్తారు.

**ప్రతీ ఏటా ఉర్సు ఉత్సవాలు....** సంవత్సరానికి ఒకసారి ఈ దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు దేశం నలుమూలల నుండి ముస్లిములతో పాటు ఇతర మతస్థులు కూడా వచ్చి సోదరభావంతో కలిసి పాల్గొంటారు. ఈ దర్గా వద్ద ఏడాదికోసారి గంధం ఉత్సవం ఘనంగా చేస్తారు. మూడు రోజులపాటు జరిగే వేడుకలకు లక్షాలాది భక్తులు తరలివస్తారు. ఇసుకేస్తే రాలనంతగా జనం హాజరవుతారు. ఆరు బయట చెట్ల కింద వసతి ఏర్పాటు చేసుకొని బస చేస్తరు. యాటలు, కోళ్లు, మలిద ముద్దలు, అత్తరు సువాసనాలతో సందడి వాతావరణం కనిపిస్తుంది. ఈ వేడుకలతో అన్నారం షరీఫ్ గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంటుంది. తెలంగాణలోని జిల్లాలతోపాటు ఇతర రాష్ట్రాలనుంచి భక్తులు భారీగా తరలి రావటం విశేషం.. శుక్ర, ఆదివారాలు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

**అన్నారం దర్గాకు ఓ.. చరిత్ర ఉందంటున్నారు పూర్వీకులు..** యాకూబ్ షావలి అరబ్బుదేశం నుంచి వలస వచ్చారట. ఆయనకు గుంషావలి, బోలె షావలి అనే తమ్ముళ్లు, మహబూబీయమ్మ అనే చెల్లెలు, గౌస్‌పాత్ అనే గురువు ఉన్నట్లు భక్తులు చెప్తారు. యాకూబ్ షావలి పేదలకు దానధర్మాలు చేసేవారట. సొమ్మునంతా దానం చేయడంతో యావదాస్తి కరిగిపోయి దేశాటనకు బయలుదేరాడట. అలా వచ్చి అన్నారంలో స్థిరపడ్డారని భక్తులు చెప్తున్నారు. కొందరు భౌతిక దాడులకు పాల్పడటంతో చెరువు తూములోకి వెళ్లి ఆయన అక్కడే మాయమయ్యారని.. తర్వాత ఓ వ్యక్తికి కలలో వచ్చి తన పేరిట దర్గా నిర్మిస్తే ప్రజలకు రక్షణగా ఉంటానని చెప్పడంతో గ్రామస్థులంతా కలిసి దర్గా నిర్మించారట.

**మతసామరస్యలకు ఈ దర్గా ప్రతీక..** ఈ దర్గాను హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు అనే భేదభావం లేకుండా భారతదేశంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, పర్యాటకులు సందర్శిస్తుంటారు. అందుకే ఈ దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది.

**షేక్ ముంతాజ్ హుస్సేన్ దర్గా సూపరింటెండెంట్..** ఈనెల 16, 17, 18 తేదీలలో జరిగే ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. వక్ఫ్ బోర్డ్ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డ్ అన్నారం షరీఫ్ ఇన్స్పెక్టర్ రియాజ్ ఆదేశానుసారం దర్గా వద్ద ఉర్సు ఉత్సవాల అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయని తెలిపారు. వచ్చే భక్తులందరికీ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్య మతస్తులు ఉరుసు ఉత్సవాలను సందర్శించాలని కోరారు. వక్ఫ్ బోర్డ్ సిబ్బందితోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది వివిధ శాఖల సిబ్బంది పనిచేస్తుంటారని ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తారని తెలిపారు. ఈ సమయంలో వక్ఫ్ బోర్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ గోర్ బంజారా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ సిటీ, జనవరి 13(ప్రజాజ్యోతి):**

గ్రేటర్ వరంగల్ పరిధి 42 వ డివిజన్ రంగశాయిపేటలో సేవాలాల్ మహారాజ్ గోర్ బంజారా పరపతి సంఘం నూతన సంవత్సరం- 2025 క్యాలెండర్ ను సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. రంగశాయిపేట సేవాలాల్ మహారాజ్ గోర్ బంజారా సంఘం అధ్యక్షులు గుగులోతు విజయ్ ఆధ్వర్యంలో సంఘం కోశాధికారి ధారావత్ సుందర్ ఇంటి వద్ద ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముందుగా సంఘం ముఖ్య సలహాదారు ఇస్లావత్ రాగ్యానాయక్ సేవాలాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 43వ మరియు 40వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ మరియు మరుపల్ల రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బంజారా సంఘం సభ్యులు క్యాలెండర్ రూపొందించడం అభినందించ దగ్గ విషయం అన్నారు. గోర్ బంజారాలంతా ఐకమత్యంగా ఉండి సంఘం అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో బంజారా సంఘం హనుమకొండ అధ్యక్షులు మరియు సభ్యులు వీరన్న నాయక్, సజ్జన్ నాయక్, అర్పిత నాయక్, కేవీఎల్ రాజేందర్ మరియు నాయకులు కర్నే రవీందర్, కొమురెల్లి యాదవ్, సంఘం గౌరవ అధ్యక్షులు హరి సింగ్, కోశాధికారి ధారావత్ సుందర్, కన్వీనర్ భూక్య వినయ్, బానోతు రవి, గూగులోతు స్వామి, భూక్య శ్రీనివాస్, సోమన్న, రాజు, సురేష్, దేవేందర్, భూక్య వీరన్న, నరేష్ ,యాక్య మరియు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడు గా రాంశెట్టి మనోజ్

**భూపాలపల్లి బ్యూరో జనవరి 13 (ప్రజాజ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల అధ్యక్షుడు గా రాంశెట్టి మనోజ్ ని నియమించినట్టు జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్నగారి భూమన్న, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ప్రకటించారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలువు మేరకు పార్టీని మండలం లో విస్తరంప చేసేందుకు రాంశెట్టి మనోజ్ కృషి చేసారని, బీజేపీ సిద్ధాంతలని, ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ప్రతిష్టకు విశేషా కృషి చేసారని గుర్తించిన అదిష్టనం అయన సేవలను మరింత ఉపయోగించుకు నెందుకు బీజేపీ మండల పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మనోజ్ విద్యార్థి దశనుండే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో మండల,జిల్లా,రాష్ట్ర స్థాయి బాధ్యతలు నిర్వహించి కార్యక్రమల్లో చురుకుగా పని చేసేవాడు గత నాలుగు సంవత్సరల నుండి బీజేవైఎం మండల అధ్యక్షులుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసాడు. మనోజ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ కి,పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి భూమయ్య కి, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి కి,మాజీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ కి, నాయకులకు, బూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు ధన్యవాదలు తెలిపారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి బోనాలు

**ఆత్మకూరు, జనవరి 13, ప్రజాజ్యోతి:**

ఆత్మకూరు మండలం తిరుమలగిరి లో మల్లికార్జున స్వామి ఆలయం ( గుండ్లు )లో ఆదివారం బోనాల జాతర అంగరంగా వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పెద్ద పట్నాలు, బోనాలు, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచి రాంపిస మనోహర్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా కొమురవెల్లి మల్లన్న బోనాల జాతర నిర్వహిస్తున్నామని అన్నారు. ఆత్మకూరు శాయంపేట, ఇతర మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఉగాది వరకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. ప్రభుత్వం చొరవ చూపి అభివృద్ధి చేయాలనీ అన్నారు.



## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న పర్వతగిరి క్రీడాకారులు

పర్వతగిరి, జనవరి 13 (ప్రజాజ్యోతి)

నెక్కొండ మండలం కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు, ఏఐకెఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులు పలు జట్లతో పోటీపడి ద్వితీయ స్థానం బహుమతి 5016 రూపాయల నగదుతో పాటు షీల్డ్ కైవసం చేసుకున్నారు.వాలీబాల్ క్రీడాకారులను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరకంగా దృఢంగా ఉండడానికి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి ఆటల పోటీలు ఎంతో దోహదపడతాయని తెలుపుతూ జిల్లాస్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్లో ద్వితీయ స్థానం సాధించి పర్వతగిరి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన ప్రతి క్రీడాకారునికి నా అభినందనలు తెలుపుతున్నా అన్నారు. ఇంకా



మునుముందు అనేక క్రీడాలలో పాల్గొని విజయం సాధించాలని కోరారు. ఈ వాలీబాల్ క్రీడ కార్యక్రమంలో జంగా మణి కెప్టెన్, జంగా సారంగపాణి వైస్ కెప్టెన్, మట్ట భరత్, ఎర్రం సిద్ధు, మొగిలి లోకేష్, జంగా సంజయ్, మేడి అనిల్, రామసాని వంశీ, జంగా బాచి, ముక్కెర సుధాకర్, గరుగు రాజు, మధుగాని శ్రీకాంత్, చిర సునీల్, మస్తుర్తి శ్రీశైలం, కర్ణాకర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల వెలికితీతలోపత్రికలు కీలకం

**పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా**

**వర్ధన్నపేట జనవరి 13 (ప్రజా జ్యోతి ):**

గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలు వెలికితీయడంలో పత్రికలు కీలక పాత్ర పోషించాలని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలే కీలకంగా ఉంటాయని వర్ధన్నపేట పి ఏ సి సి ఎస్ చేర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా అన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో వర్ధన్నపేట నియోజకవర్గం నవతెలంగాణ జర్నలిస్టు మంచోజు సత్యనారాయణ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా, నవతెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పలువురి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ ఆవిష్కరణ కార్యక్రమంలో, మాదిగ ఐక్య సమితి (మాస్) వ్యవస్థాపకులు మిద్దపాక రవీందర్, రాష్ట్ర అధ్యక్షులు జన్ను



రాములు, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తూల్ల కుమార స్వామి, మాజీ సర్పంచ్ పెంచాల కుమార స్వామి, రాయపురం కుమారస్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల వెంకన్న, మాజీ ఎంపిటిసి గోడిశాల శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు రాగి విశ్వరూప చారి, గ్రామ అధ్యక్షులు శంకపెల్లి కనుక చారి, గ్రామ పౌరులు పోషాల శ్యాంప్రసాద్, కుమార్ స్వామి, హరికృష్ణ రాము, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాటమే పొన్నం అన్న ఆరాటం..

**- బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమాలు..**

**- పీపుల్స్ వార్ నుంచి..బీఎస్పీ వరకు రాజకీయ ప్రస్థానం కొనసాగింపు**

**టేకుమట్ల జనవరి 13 ప్రజాజ్యోతి న్యూస్**

గౌడ సామాజిక వర్గంలో పుట్టి..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న పులిబిడ్డ పొన్నం భిక్షపతి గౌడ్ చిన్నప్పటి నుంచే తిరుగుబాటు తత్వాన్ని పునికి పుచ్చుకున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన పొన్నం మణెమ్మ-మొండయ్య దంపతులకు అక్టోబర్ 10, 1974న జన్మించాడు. చిన్నప్పటి నుంచే సోషలిజం భావాలను అలవర్చుకున్న ఆయన పదవ తరగతి వరకు విద్యనభ్యసించాడు. చదువుకునే రోజుల్లోనే నిషేధిత పీపుల్స్ వార్ పార్టీకి ఆకర్షితుడై ఆ పార్టీకి సానుభూతిపరుడుగా పనిచేశారాయన. తండ్రికి ఆసరాగా వ్యవసాయం చేసుకుంటూ..గీతా వృత్తిని నేర్చుకున్నాడు. సమాజంలో జరుగుతున్న అవినీతిని, బహుజన సమాజంపై అగ్రవర్ణాలు చేస్తున్న పెత్తనాన్ని ఎదిరించడంలో పొన్నం భిక్షపతి గౌడ్ దిట్ట. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాలను ఎదిరించడం, బహుజనుల హక్కుల కోసం పోరాటం చేయడంతో ఆయన ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నాడు. అడుగుతే వచ్చేది బిక్షం..పోరాడితే వచ్చేదే రాజ్యాధికారమంటూ బహుజన సమాజాన్ని చైతన్యం చేస్తూ..బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేసేందుకు సన్నద్ధం చేస్తున్నాడు. ఈ దశలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నాయకత్వంలో 2021లో బీఎస్పీ పార్టీలో చేరాడు. అనంతరం బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జిగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ బహుజనులను ఏకం చేయడం కోసం నిరంతరం ఆయన కృషి చేస్తున్నాడు. అలాగే గత 5 సంవత్సరాలుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మోకు



దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతూ..గౌడన్నలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆయన 2020లో గౌడ హక్కుల సాధన పేరిట టేకుమట్ల మండలం నుంచి చిట్యాల, మొగుళ్ళపల్లి, రేగొండ, గణపురం, భూపాలపల్లి వరకు పాదయాత్రను నిర్వహించి జిల్లా కలెక్టర్ కు గౌడ హక్కుల సమస్యలపై నివేదికను సమర్పించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం నిరంతరం పరితపించే పొన్నం భిక్షపతి గౌడ్ ఉన్నతమైన స్థానంలో నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### గాజర్ల రఘుపతి గౌడ్ జ్ఞాపకార్థం టీ-షర్ట్ ల బహుకరణ

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 13** గణపురం మండల కేంద్రానికి చెందిన గాజర్ల రఘుపతి గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్ సోమవారం క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను బహుకరించారు. క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ లను పంపిణీ చేసిన సందర్భంగా చింటూ గౌడ్ ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో క్రికెట్ టీం సభ్యులు నిమ్మ సురేందర్, తాళ్లపల్లి సాయి వర్ధన్, ఎండి ఇమ్రాన్, ఎండి వాజిత్, ఎండి .ముజ్జు,సోను, రోహన్, బబ్లు,తాళ్లపల్లి శివ, అఖిల్, వాంకుడోతూ గణేష్, కార్తీక్, రాపర్తి సాయిరాం, రాజు, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## రాయపర్తి మండల బీజేపీ అధ్యక్షులు గా నూనె అనిల్ యాదవ్

రాయపర్తి, జనవరి 13, ప్రజాజ్యోతి.





భారతీయ జనతా పార్టీ రాయపర్తి మండల నూతన అధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన నూనె అనిల్ యాదవ్ నీ నియమిస్తున్నట్లు జనగాం జిల్లా ఎన్నికల అధికారి ప్రకాష్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన నూనె అనిల్ యాదవ్ మాట్లాడుతు గతంలో ఏ.బీ.వీ.పీ లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక బాధ్యత లు నిర్వర్తించి 5 సంవత్సరాల పూర్తి సమయ కార్య కర్తగా విద్యార్థులను సంఘటితం చేస్తూ విద్యార్థుల సమస్యల పై పోరాటం చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమం లో చూరుకూగా పోరాటం చేసి రాష్ట్ర సాధనలో భాగస్వామ్యం కావడం జరిగింది. భారతీయ జనతా యువజన విభాగం లో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా లోక్ సభ ఎన్నికల రాయపర్తి మండల కన్వీనర్ గా బాధ్యలు చేయడం జరిగింది పార్టీ కార్యక్రమం లో చురుకుగా పాల్గొంటున్నా నన్ను నాపై నమ్మకం తో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి సహకరించిన జనగాం జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి కి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి కి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి కి, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ కి. కో. కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు కి జనగామ జిల్లా సి. ఓ .రిటర్నింగ్ అధికారి దొంగరి మహేందర్ కి జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ కి జిల్లా ఉపాధ్యక్షులు రంగు రామ్ కి బీజేపీ సీనియర్ నాయకులకు మరియు మండల సీనియర్ నాయకులకు బూతు అధ్యక్షులకు శక్తి కేంద్ర ఇన్చార్యులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ, గణపురం ఎస్ఐ దంపతుల పూజలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 13** గణపురం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పౌర్ణమి సోమవారం సందర్భంగా భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మమత దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి నందీశ్వరుని పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రుద్రాభిషేకం లో సిఐ నరేష్ కుమార్ గౌడ్, ఎస్ ఐ రేఖ అశోక్ మమత దంపతులు పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సంక్రాంతి భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి క్యూలైన్ లో స్వామివారిని దర్శించుకున్నారుపూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.



# శరభ శరభ వీరభద్ర నామస్మరణతో మార్మోగిన కొత్తకొండ దేవాలయం

మొదటి పేజీ తరువాయి

మధ్యాహ్నం కడిపికొండ, ఉల్లిగడ్డ దామెర గ్రామాలకు చెందిన కుమ్మరి కులస్తులు వారి ఎడ్లబండ్లతో ఊరేగింపుగా దేవస్థానమునకు విచ్చేసి బోనం తో పాటు శివ సత్తు లు శాలివాహనులు వీర నృత్యాలతో వీర బోనం సమర్పించి ఆలయప్రవేశం చేసి స్వామివారికి అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా జరిగినది . ఈ కార్యక్రమంలో కుమ్మరి కులస్తుల తో పాటు దేవాలయ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బోనాల ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాజీపేట ఏసిపి తిరుమల్ ఎల్కతుర్తి పులి రమేష్ ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్, ముల్కనూర్, వంగర, ఎస్ఐలు సాయిబాబు, దివ్య పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి కుమ్మరి వారి బోనాన్ని సంపూర్ణం చేశారు . ఈ కార్యక్రమానికి చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా , ధర్మకర్తలు,దేవాలయ అసిస్టెంట్ కమిషనర్, సి ఎఫ్ ఓ సునీత, దేవాలయ కార్యనిర్వహణాధికారి కిషన్ రావు అర్చకులు సహకారంతో కుమ్మరిబోనం పూర్తి చేశారు. దీంతో నేటి నుండి బ్రహ్మోత్సవాల ప్రక్రియ ప్రారంభమైనాయి. దేవాలయానికి విచ్చేసిన పొన్నంప్రభాకర్ సోదరుడు పొన్నం సత్యం తోపాటు, అతిధులకు దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, దేవాలయ మాజీ చైర్మన్ లు పిడిశెట్టి కనకయ్య,,వెంకట్ రెడ్డి, మాడిశెట్టి కుమారస్వామి ,మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కొలుగురి రాజు, ఆదరి రవీందర్ ,కంకల సమ్మయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, పూదరి రవీందర్, చాడ సత్యనారాయణరెడ్డి,గుర్రాల మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ ,కొత్తకొండ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్ధమల్ల వెంకటేష్, డైరెక్టర్ కొంగ%శీ%డ సమ్మయ్య, గాజుల సతీష్, లక్ష్మణ్ నాయక్, కోతి రవీందర్, దూడల సంపత్ గౌడ్, కోక్కరకొండ రాజు,గుర్రాల భాస్కర్ రెడ్డి , బుర్ర సమ్మయ్య, రంజిత్ ,కంతుల మోహన్, సిద్ధమల్ల రాజమౌళి, అశోక్, రాయిశెట్టి వణేష్, మా రెడ్డి తిరుపతి రెడ్డి, నాగరాజు, అశోక్ ముఖర్జీ, మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ ,నారగోని నరేందర్ గౌడ్, చంటయ్యపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కంతుల నరేందర్, అధికారులు ఎంపీడీవో వీరేశం , ఎంపీ ఓ నాగరాజు, దేవాలయ పరిసర ప్రాంతాలలో తమ సిబ్బందిచే పారిశుద్ధ కార్మికులు నిర్వహించారు . ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ సతీష్ కుమార్ భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా మంచినీటి సౌకర్యం కల్పించారు. దేవాలయ అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, గుడ్ల శ్రీకాంత్ శర్మ,అర్చకులు తాటికొండ వీరభద్రయ్య , సందీప్ శర్మ,, వినయ్ శర్మ ,శరత్ చంద్ర, శివకుమార్ శర్మ, శశాంక్ శర్మ,, గురు ప్రసాద్, శ్రవణ్ శర్మ, రవిశర్మ, తదితరులతో పాటు సిబ్బంది కొండూరు రవీందర్, మల్లారెడ్డి,, శ్రీధర్, రాజేందర్, రాజమౌళి, రాజు తదితరులతో పాటు వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు





# కొత్తకొండ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు

డిఎంహెచ్వో ఏ అప్పయ్య

**భీమదేవరపల్లి జనవరి13 ప్రజా జ్యోతి....** కొత్తకొండ జాతరకు వచ్చేటువంటి భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య వైద్యాధికారులు ,సిబ్బంది కి సూచించారు . సోమవారం జాతరలో ఏర్పాటు చేసినటువంటి వైద్య శిబిరమును సందర్శించి అక్కడ అందిస్తున్నటువంటి సేవలను ,ఏర్పాటులను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈనెల 18వ తేదీ వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు డాక్టర్లను ,36 మంది పారామెడికల్ సిబ్బందిని మూడు షిఫ్టులలో డ్యూటీలు వేయడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో ప్రాథమిక వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు .అలాగే అత్యవసర సేవల నిమిత్తం 2 - 108 సర్వీసు ల ని కూడా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అవసరమైన చికిత్సలతో పాటుగా ప్రజల్లో వివిధ ఆరోగ్య కార్యక్రమాల పట్ల అవగాహన కలిగించడం .అలాగే వైద్య సిబ్బంది వచ్చినటువంటి భక్తులకు చలికాలం జాగ్రత్తలు , వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రంలను కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ




సందర్భంగా ఓ ఆర్ ఎస్ జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన కరపత్రంలను డాక్టర్ అప్పయ్య ఆవిష్కరించారు. ఇప్పటివరకు 126 మంది భక్తులకు వైద్య సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. డాక్టర్ పి ప్రదీప్ రెడ్డి డెమో వి అశోక్ రెడ్డి ,డాక్టర్ ఎస్ మౌనిక ,డాక్టర్ ఎస్ వినోద్ కుమార్ హెచ్ఈవో ఎస్ రాజేశ్వర్ రెడ్డి ,సూపర్వైజర్ విమల కుమారి , విప్లవ కుమార్,ఏఎన్ఎం అనిత , సత్య వేద,ఆశాలు ,ఎమ్మెన్వోలు 108 సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు

ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్

భీమదేవరపల్లి జనవరి 13..ప్రజా జ్యోతి...

కొత్త కొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కాజీపేట ఏసిపి తిరుమల్,సీఐ పులి రమేష్ తెలిపారు. సోమవరం కొత్తకొండ దేవస్థానంలో సీఐ విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండి జరిగే బ్రహ్మోత్సవాలకు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా నేతృత్వంలో , కాజిపేట్ఏసిపి తిరుమల్ ఆధ్వర్యంలో400 మంది పోలీసులచే భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా షీ టీంలు , టాస్క్ ఫోర్స్ తో పాటు ప్రత్యేక బలగాలను దేవస్థానం లోపట, జాతర ప్రాంగణంలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పోలీసులకు భక్తులు సహకరించాలని క్యూలైన్ల ద్వారా భక్తులు దేవాలయంలోకి వెళ్లాలని క్యూ లైన్ ఏర్పాట్లు .చేసినట్లు పార్కింగ్ స్థలంలో వాహనాలను పార్కింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాణా అధికారి పి కిషన్ రావు, ఎస్ఐ సాయిబాబు , దివ్య తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా చెక్కును అందజేసిన దాస్యం

హసన్ పర్తి,జనవరి-13(ప్రజాజ్యోతి):

మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ బీమా చెక్కును కార్యకర్త కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ చీఫ్ విప్ అన్నారు. హసన్పర్తి మండలం బైరాన్పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి ఇటీవల మరణించారు. కాగా పార్టీ సభ్యత్వ బీమా రెండు లక్షల చెక్కును బాధితు ని భార్య సవిత కు అందజేశారు. పార్టీకి బలం కార్యకర్తలే అని, పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకొని ఉన్న వారికి మంచి రోజులు వస్తాయని అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టసుఖాలు ముందే గ్రహించి ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించిందని వివరించారు. కార్యక్రమంలో బైరాన్పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మధుకర్ రెడ్డి , పీఏసీఎస్ మల్లారెడ్డి పల్లె సొసైటీ వైస్ చైర్మన్ ములకలపల్లి జయశంకర్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గోగుల శ్రీనివాస్, టీఆర్ఎస్వీ నాయకులు జట్టి రాజేందర్, నాయకులు పిడుగు రాజేందర్, యాదగిరి, శివకుమార్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**భీమదేవరపల్లి జనవరి13 ప్రజాజ్యోతీ....** పుష్కరకాలం (12 ఏళ్ల) తర్వాత వాట్సాఫ్ వేదిక పుణ్యమా అని ఆ బాల్య స్నేహితులు ఒక్కటయ్యారు. ఒకరినొకరు చూసుకున్న ఆనందంలో తబ్బిబ్బయి చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు, తాము ఆడుకున్న పాఠశాల పరిసరాలు తనివితీరా చూసుకొని గత కాలపు అనుభూతులను స్నేహితులతో పంచుకొని, అంతులేని ఆనందాన్ని పంచుకున్నారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని విశ్వశాంతి విద్యాలయంలో 2012-2013 విద్యా సంవత్సరం నాటి పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. 12 ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. చిన్ననాటి స్నేహితులు చదువుకునే రోజులు, చేసిన అల్లరి ఇలా గడిచిన మధురమైన రోజుల్ని మళ్ళీ మళ్ళీ గుర్తు చేసుకుంటూ తమ అనుభూతుల్ని పంచుకున్నారు.

**గురువులకు ఘన సన్మానం..** తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, తమ లాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మృతి చెందిన స్నేహితులకు నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. పూర్వపు ఉపాధ్యాయులు దస్తరి ఉమామహేశ్వర్, చెప్యాల గోపాల్ రెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి, రమేష్, నజీమ్, జయ, కరుణశ్రీ, భారతిలను ఘనంగా సన్మానించారు.



## శరభ శరభ వీరభద్ర నామస్మరణతో మార్మోగిన

# కొత్తకొండ దేవాలయం

వీరభద్రుని దృశ్యమాలిక

